# SSC PUBLIC EXAMS - TELANGANA STATE
## MODEL PAPER-II

**Sub :** తెలుగు ప్రథమభాష **CLASS : X** **PAPER-II**

**Time : 2.45 Hours** **Max. Marks : 40**

సూచనలు :

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి. అర్థం చేసుకోండి. మిగతా 2.30ని॥ల సమయంలో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులను, జవాబు పత్రంలోనే వ్రాయండి.

## Part-A

**II. అవగాహన-ప్రతిస్పందన (చదవడం-అవగాహన చేసుకోవడం) (20 మార్కులు)**

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5x1=5**

కైకేయి స్వయంగా తెచ్చి ఇచ్చిన నార చీరలను సీతారామ లక్ష్మణులు ధరించారు. తల్లిదండ్రులకు సమస్కరించారు. సుమిత్ర లక్ష్మణుడితో "నాయనా క్షరాముణ్ణి నీ తండ్రి అయిన దశరథుల వారిలాగా, సీతను నన్నుగా భావించ. అడవిని అయోధ్య అనుకో, సుఖంగా వెళ్ళి రమ్మ" ని దీవించింది. సుమంత్రుడు రథాన్ని సిద్ధం చేశాడు. సీతారామ లక్ష్మణులు రథాన్ని ఎక్కారు. రథం వేగంగా ముందుకు సాగుతుంది. శ్రీరాముణ్ణి వీడలేక కొందరు పౌరులు ఆ రథానికి రెండు వైపులా, వెనుక భాగంలో వేలాడారు. మంగళవాద్య ఘోషతో మార్మోగవలసిన అయోధ్య దుఃఖ సంద్రమైంది. దశరథుడు తీవ్రమైన బాధతో కౌసల్యా మందిరానికి వచ్చాడు. కౌసల్యాదేవి శోకమూర్తిలా ఉంది. సుమిత్రాదేవి ఆమెను ఓదార్చింది.

1. నార చీరలను రామలక్ష్మణులకు ఎవరు తెచ్చి ఇచ్చారు?
2. సీతను నన్నుగా భావించమని ఎవరు ఎవరితో అన్నారు?
3. సుమంత్రుడు దేన్ని సిద్ధం చేశాడు?
4. పౌరులు ఎందుకు రథానికి వేలాడారు?
5. కౌసల్యాదేవిని ఓదార్చింది ఎవరు?

**ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి.** **5x1=5**

"మొదటి ప్రపంచ యుద్ధంతో పాటు నేను భూమి మీద పడిన అది 09–09–1914" అని కాళోజి తన ఆత్మకథ "ఇది నా గొడవ" లో తెలిపాడు. కాళోజి "రట్టభళ్ళి" అనే ఊర్లో పుట్టాడు. 1939లో "లా" పూర్తి చేశాడు. 1940లో గవిచెర్ల గ్రామానికి చెందిన రుక్మిణిని వివాహం చేసుకున్నాడు. కాళోజి నిరంతర ఉ ద్యమజీవి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడు. రజాకార్ల నెదిరించి జైలు జీవితం గడిపాడు. నిజాం రాజును ఎదిరించాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరు చేశాడు. తెలంగాణ పక్షాన నిలిచి తాడిత, పడిత ప్రజల గుండెలలలో కొలువైన కవి కాళోజి. దాశరథి అన్నట్లు "తెలంగాణ ఆధునిక సాహిత్య ముఖద్వారాం కాళోజి." రాజాకార్లపై ఆయన కోపాన్ని పరాకాష్టకు చేర్చిన కవిత "కాలటేసి తీరాలె" ఇందులోని కసి తెలంగాణ ప్రజలందరిది.

6.

7.

8.

9.

10.

**ఇ) కింది ఏదైన ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, ప్రతిపదార్థం రాయండి. 1x5=5**

11. తెలంగాణమ్మున గడ్డి.......................సయ్యాటలాండెన్ దివిన్.

(లేదా)

ఊరూరం జనులెల్ల బిక్షమడరో.........................శ్రీ కాళహస్తీశ్వరా!

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5x1=5**

తన కోపమే తన శత్రువు
తన శాంతమే తనకు రక్ష దయచుట్టంబౌ
తన సంతోషమే స్వర్గము
తన దుఃఖమే నరకమండ్రు తథ్యము సుమతీ!

12. మానవుని రక్షించేది ఏది?
13. మానవునకు శత్రుకు ఏది?
14. స్వర్గనరకాలు ఎవరి చేతిలో ఉన్నాయి?
15. ఈపద్యం ఏ శతకంలోనిది?
16. ఈ పద్యాన్ని బట్టి మానవులు ఎలా ఉండాలి?

**సృజనాత్మకత-వ్యక్తీకరణ (10 మార్కులు)**

**అ) కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము. 5x1=10**

17. ఇటీవల జిగిన ప్రపంచ తెలుగు మహాసభల గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి?
18. “హరితహారమును” గురించి తెల్పుతూ కర పత్రం తయారుచేయండి?

19. "నగరజీవికి తీరిక దక్కదు, కోరిక చిక్కదు" అని వ్యాఖ్యానించడంలో రచయిత "అనిశెట్టి ప్రభాకర్" గారి ఉద్ధేశ్యం ఏమిటి?

## Part-B

**II. భాషాంశాలు (వ్యాకరణ) (10 మార్కులు)**

**ఆ) కింది వానికి సరైన సమాధానం గుర్తున (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి. $20x^1/_2=10$**

1. "భాషాభిమాని" పదంలోని విడదీసిన పదాలను గుర్తించండి. ( )
   అ) పూచెను+కాలువలు ఆ) పూచెను+కలువలు ఇ) పూచెన్+కలువన్ ఈ) పూచిన+కలువ
2. అకారానికి ఇ,ఉ,ఋ,లు పరమైతే క్రమంగా ఏ,ఓ,ఆర్.లు ఏకాదేశంగా వచ్చినపుడు ఏర్పడే సంధి. ( )
   అ) సంవర్ణదీర్ఘ సంధి ఆ) యణాదేశ సంధి ఇ) గుణ సంధి ఈ) వృద్ధి సంధి
3. "దశ సంఖ్య గల దిక్కులు" కింది వాటిలో సమానపదం గుర్తించుము. ( )
   అ) దశదిక్కులు ఆ) ధశలలో దిక్కులు ఇ) దిక్కులుదశ ఈ) దశకు దిక్కులు
4. భాషా సంస్కృతులు ఏ సమాసం. ( )
   అ) ద్విగు సమాసం ఆ) షష్టి సమాసం ఇ) ద్వంద్వ సమాసం ఈ) రూపక సమాసం
5. "గురువు జ్ఞాన జ్యోతులను ప్రకాశింపజేస్తాడు" ఈ వాక్యాంలో అలంకారం ఏది. ( )
   అ) ఉత్ప్రేష్ ఆ) ఉపమా ఇ) రూపాలంకారం ఈ) స్వభావోక్తి
6. "ద్విగు సమాసానికి ఉదాహరణ కాని పదము ఏది? ( )
   అ) నాలుగు దిక్కులు ఆ) ఏడు రోజులు 2) వనపాలకులు ఈ) నవరసాలు
7. వృత్యానుప్రాసాలంకారం యొక్క లోణం గుర్తించండి. ( )
   అ) ఒకే అక్షరం పదాలు వాక్యాలు చివర రావడం ఆ) ఒకే అక్షరం పదాలు
   ఇ) హల్లుల జంట వెంట వెంటనే రావడం ఈ) ఒకే పదము అర్థ బేధంతో రావడం.
8. స,భ,ర,న,మ,య,వ అనే గణాలు ఏ పద్యపాదానికి చెందినది. ( )
   అ) చంపకమాల ఆ) శార్ధూలం ఇ) మత్తేభం ఈ) సీసము
9. "యగణము" పదమునకు సరిపోయే లఘు గురువులను గుర్తించండి. ( )
   అ) ఆ) ఇ) ఈ)
10. కింది వాటితో "ఉత్పలమాల"కు సంబంధించని లక్షణమేది. ( )
    అ) పదవ అక్షరం యతి స్థలం ఆ) మ, స,జ,స,త,త,గ
    ఇ) నాలుగు పాదాలుంటాయి ఈ) ప్రతి పాదంలో 20 అక్షరాలుంటాయి.
11. "ధరణీశ్వరుడు" ఏ సంధిపదము గుర్తించుము. ( )
    అ) గుణసంధి ఆ) యణాదేశసంధి ఇ) వృద్ధిసంది ఈ) సవర్ణదీర్ఘసంధి
12. "నెమలి కంఠం శంకరుని కంఠం వలె నీలంగా ఉంది" అను వాక్యంలోని అలంకారం ( )
    అ) స్వభావోక్తి అలంకారం ఆ) రూపకాలంకారం ఇ) ఉపమాలంకారం ఈ) అతిశయోక్తి అలంకారం
13. 'ఇంట్లో మాట్లాడే భాష బడిలో చదివే భాష వేరు వేరు దానిలోని సామాన్య వాక్యం ఏది ( )
    అ) ఇంట్లో మాట్లాడే భాష మరియు బడిలో చదివే భాష వేరు
    ఆ) ఇంట్లో మాట్లాడే భాషవేరు, బడిలో చదివే భాష వేరు
    ఇ) ఇంట్లో మాట్లాడే భాష వేరు, బడిలో చదివే భాష వేరు కాదు ఒకటే
    ఈ) ఇంట్లో మాట్లాడే భాష అయిన బడిలో చదివే భాష అయిన వేరు

14. గీతపాటలు పాడడం నేర్చుకుంది, గీతబాగా పాటలు పాడింది. ( )

అ) గీత పాటుల నేర్చుకుంది కాబట్టి బాగాపాడింది.

ఆ) గీత పాటుల నేర్చుకుని బాగాపాడింది.

ఇ) బాగా నేర్చుకొని బాగా పాడింది గీత

ఈ) గీత పాటలు నేర్చుకుండి అందువల్ల బాగా పాడింది.

15. "నగర గీతం పాఠం అలిశెట్టి ప్రభాకర్ చేత రాయబడింది" కర్తరీ వాక్యం గుర్తించండి. ( )

అ) నగర గీతం పాఠం అశిశెట్టి ప్రభాకర్ రాశారు.

ఆ) అలిశెట్టి ప్రభాకర్ నగరగీతం పాఠం రాశారు.

ఇ) నగరగీతం పాఠం రాశారు అలిశెట్టి ప్రభాకర్

ఈ) నగరగీతం పాఠము అలిశెట్టి ప్రభాకర్ రాయబడెను

16. కింది వాటిలో "మత్తేభము" గణాలేవి ( )

అ) స,భ,ర,న,మ,య,వ ఆ) న,జ,భ,జ,జ,జ,ర ఇ) భ,ర,న,భ,భ,ర,వ ఈ) మ,స,జ,స,త,త,గ

17. తాను తన ఊరును ప్రేమిస్తున్నాని రాజేష్ అన్నాడు. ప్రత్యక్ష కథనం గుర్తించండి. ( )

అ) రాజేష్ అనాడు తాను ఊరును ప్రేమిస్తున్నాని

ఆ) నేను నా ఊరును ప్రేమిస్తున్నాను అన్నాడు రాజేష్

ఇ) నేను ప్రేమిస్తున్నాను నా ఊరును అన్నాడు.

ఈ) ప్రేమిస్తున్నాడు రాజేష్ తన ఊరును

18. ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించి చెప్పు అలంకారం ( )

అ) ఉపమా ఆ) రూపకం ఇ) అతిశయోక్తి ఈ) ఉత్ప్రేక్ష

19. "మనుషులంతా పుట్టుకతో సమానం" అని భాగ్యరెడ్డివర్మ అన్నారు. (పరోక్ష కథనం రాయండి) ( )

అ) పుట్టుకతోనే మనుషులు సమానమని భాగ్యరెడ్డివర్మ అన్నారు.

ఆ) మనుషులంతా పుట్టుకతో సమానమని భాగ్యరెడ్డివర్మ అన్నారు.

ఇ) మనిషి పుట్టుకతో సమానమని భాగ్యరెడ్డి వర్మ అన్నారు

ఈ) పుట్టుకతో సమానమైనవారు మనుషులు అని భాగ్యరెడ్డివర్మ అన్నారు.

20. కృష్ణ శతకం రాశాడు. కృష్ణ అచ్చు వేయించాడు. (సంశ్లిష్ట వాక్యం రాయండి) ( )

అ) కృష్ణ శతకం రాశాడు అచ్చు వేశాడు ఆ) కృష్ణ శతకం అచ్చు వేయడానికి రాశాడు.

ఇ) కృష్ణ శతకం ఈ) కృష్ణ శతకం రాసి అచ్చు వేయించాడు.